క్లుప్తంగా

పశు పోషణపై అవగాహన ఉండాలి



రైతులకు పశు సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి రమేష్

కృష్ణగిరి: రైతులకు పశు పోషణపై అవగాహన ఉండాలని కంబాలపాడు పశువైద్యాధికారి రమేష్ తెలిపారు. మండల పరిధిలోని పెనుమాడ గ్రామంలో గురువారం ఆయన రైతులకు పశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువులను ఎక్కువసేపు ఎండలో ఉంచకుండా నీడపాటున ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సంపూర్ణ దాణాను ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద అందజేయడం జరుగుతుందన్నారు. 200కేజీలు రూ.3,560 ఉండగా ఇందులో రూ.2,260 సబ్సిడీపోనూ రైతు రూ.1,300లు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

సకాలంలో సేవలు అందించాలి

మద్దికెర : సమస్యలు పరిష్కరించాలని కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని తహసీల్దార్ నాగరాజు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. భూముల రీసర్వే పనులు రైతుల సమక్షంలో పూర్తి చేయాలన్నారు. సచివాలయాల్లో అందుతున్న సేవలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

వెల్దుర్తి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ శ్రీనివాసరావ్‌తో కలిసి తహసీల్దార్ రాజేశ్వరి ప్రారంభించారు. తొలిరోజు ప్రజలకు చలివేంద్రం ద్వారా మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి పూర్తయ్యే వరకు చలివేంద్రం ద్వారా ప్రజలకు తాగునీరు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

మద్దికెర : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ నాగరాజు ప్రారంభించారు. ఎండలు మండుతున్నాయని, ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా తహసీల్దార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రవికుమార్, వీఆర్వోలు రంగస్వామి, పక్కీరప్ప, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సచివాలయంలో స్పందన నిర్వహించాలి

వెల్దుర్తి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రతి రోజూ సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన తప్పనిసరిగా నిర్వహించాలని తహసీల్దార్ రాజేశ్వరి ఆదేశించారు.స్థానిక కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అన్ని సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వ హించి ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీక రించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

యువతి వివాహానికి చేయూత



పెళ్లి సామగ్రిని అందిస్తున్న వహబ్

ఎమ్మిగనూరుటౌన్:స్థానిక ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వహబ్ ఓ పేదింటి యువతి వివాహానికి కావాల్సిన సామగ్రిని అందించి చేయూతనందించారు. గురువారం పట్టణాని కి చెందిన ఆజాం అనే వ్యక్తి కూతురి వివాహని కి కావాల్సిన దాదాపు రూ.25వేల విలువైన పలు వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మాచాని స్కూల్ మాజీ ఏఓ వైకుంఠవాసు, రంగస్వామిగౌడ్, ఉపాధ్యాయులు వెంకటేష్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

23న అంబేడ్కర్ గురుకులం ప్రవేశ పరీక్షలు

వెల్దుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశానికి ఈనెల 23న పరీక్షలు జరుగనున్నాయి. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్‌కే రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకులం పరీక్ష కేంద్రంలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 943 మంది హాజరుకానున్నారని ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసూన తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంట్రన్స్ పరీక్షకు 515మందిని కేటాయించారన్నారు.

సచివాలయాలు... సేవా కేంద్రాలు!

- ఊళ్లలోనే అందుతున్న సకల ప్రభుత్వ సేవలు
- సాంకేతిక పరిజ్ఞానంతో సకాలంలో ధృవీకరణ పత్రాలు
- ఎవరి సిఫారుసులు లేకుండానే పూర్తవుతున్న పనులు
- సచివాలయ, వలంటీర్ వ్యవస్థలపై సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామీణులు



కురుకుంద గ్రామ సచివాలయ కేంద్రం



ఆలూరు సచివాలయంలో ఆధార్ సేవలు పర్యవేక్షిస్తున్న అధికారులు (ఫైల్)

ఆలూరు రూరల్: ప్రజల వద్దకే పాలన లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు అందరి మన్ననలు పొందుతున్నాయి. సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల ఏర్పాటుతో పల్లెలు పట్టణాలను తలపిస్తున్నాయి. ఉన్న ఊర్లోనే సకల సేవలు అందుతుండంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి రెండు వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేయడంతో ప్రజలకు సేవలు సకాలంలో అందుతున్నాయి. సచివాయాల్లోనే డిజిటల్, సాంకేతిక సేవలు అందిస్తున్నారు. ప్రతి అధికారిక పత్రం కోసం ప్రభుత్వ కార్యాలయాల, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరగకుండా పల్లెల్లో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో అందజేస్తున్నారు. ఆలూరు నియోజకవర్గంలోని 96 సచివాలయాలు ప్రజలకు విస్తృతంగా సేవలు అందజేస్తున్నాయి. ప్రజలు వారి అవసరం కోసం దరఖాస్తు చేసుకుంటే ధృవపత్రాల స్థాయి మేరకు 15 నిమిషాల నుంచి 72 గంటల్లో అందిస్తున్నారు సచివాలయాల ఉద్యోగులు.

అందుబాటులో ఉన్న సేవలు

ప్రతి సచివాలయంలో ఈ–సేవలు అందుబాటులో వచ్చాయి. ప్రస్తుతం 380 రకాల సేవలు ప్రజలకు అందుతున్నాయి. ఆయా సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు, వలంటీర్ల సహాయంతో ప్రజలకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నారు. కులం, ఆదాయం, ఆధార్, ఈకేవైసీ, పట్టాదారు పాసు పుస్తకం, వన్‌బీ అడంగల్, ఎఫ్‌ఎంబీ, జనన, మరణ ధృవపత్రాలు, కొత్త రేషన్ కార్డులు, ఈసీ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు వివిధ రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నారు సచివాలయ ఉద్యోగులు. ఒక్కో సేవకు రూ. 15లకే అందజేస్తున్నారు. గతంలో మీసేవ కేంద్రాల్లో సేవలు అందుతున్నప్పటికీ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసేవారు. ఈ క్రమంలో ప్రభుత్వ సచివాలయాల ద్వారా గ్రామీణ ప్రజలకు ఇలాంటి సేవలను పారదర్శకంగా అందుతుండడంతో ప్రజల ఇబ్బందులు తీరాయి. అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాల ద్వారా మొబైల్ ఆధార్ సేవలు

గతంలో ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు కొత్త ఆధార్ కోసం ప్రజలు ఆధార్ సెంటర్లకు వెళ్లి అధిక డబ్బులు ఇవ్వలేక ఆర్థికంగా ఇబ్బంది పడేవాళ్లు. మండల కేంద్రానికి ఒకే ఆధార్ కేంద్రాలు ఉండడంతో రవాణా ఖర్చుతో పాటు సమయం వృథా అయ్యేది. ఈ సమస్యపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నెలా కొన్ని సచివాలయాలు ఎంపిక చేసుకుని నిర్దేశించిన తేదీల్లో వారం రోజుల పాటు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఆధార్ కార్డులో మార్పులు, ఆధార్ కార్డు బదిలీ, కొత్త ఆధార్ నమోదు చేస్తున్నారు. మార్పులు, కొత్త ఆధార్ కోసం రూ. 50 నుంచి వంద వరకు రుసుము తీసుకుంటున్నారు. ఆధార్ అప్‌డేట్, ఈకేవైసీ వంటి సేవలు ఉచితంగా ప్రజలకు అందుతున్నాయి.

ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని తప్పింది



గ్రామ సచివాలయాలు రావడంతో ఆఫీసుల చుట్టూ తిరిగాల్సిన పని తప్పింది. గతంలో ఏదే ని సర్టిఫికెట్ కావాలంటే ఆయా శాఖల కార్యాలయానికి వెళ్లి ఆధికారులతో సంతకాలు చేయించుకుని మీ సేవ కేంద్రాల్లో అప్లై చేసుకునే వాళ్లం. ప్రస్తుతం సచివాలయాల్లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటున్నారు. సులభంగా సమస్యలు పరిష్కారం అవుతున్నాయి.

– శమ్ము, హొళగుంద గ్రామం,ఈబీసీ కాలనీ

ఇబ్బందులు తీరాయి



సచివాలయ వ్యవస్థ అందుబాటులో వచ్చిన తర్వాత కష్టాలు తీరాయి. గతంలో పనుల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాలంటే ఇబ్బంది ఉండేది. కావాల్సిన ధృవ పత్రాలు వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలో అందుతున్నాయి. ఎలాంటి ఇబ్బంది లేదు. సేవలు బాగున్నాయి.

– రాజు, ఆలూరు

ప్రజల నుంచి మంచి స్పందన



సచివాలయాల్లో సేవలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. పెండింగ్ సమస్యలన్ని పరిష్కారం అవుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం. సచివాలయాల్లో అందుబాటులో వచ్చిన ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– అల్లబకాష్, ఎంపీడీఓ, ఆలూరు

వరిగడ్డి దగ్ధం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని సోగనూరు గ్రామంలో గురువారం సాయంత్రం లాల్‌సాబ్ అనే వ్యక్తి ట్రాక్టర్‌పై తీసుకు వెళ్తున్న వరిగడ్డికి విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ డ్రైవర్ పరుగులు తీయగా, గ్రామస్తులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించటంతో కొద్దిసేపటికి గ్రామానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. దాదాపు రూ. 20 వేల వరకు నష్టం జరిగిఉంటుందని బాధితుడు లాల్‌సాబ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

తుగ్గలి : ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం ఎద్దులదొడ్డిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణ, రంగమ్మ దంపతుల రెండో కుమారుడు రాముడు(32) ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాముడుకు భోజనం తీసుకొచ్చిన బంధువు గమనించి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూశారు. తల్లిదండ్రులు బతుకు దెరువు నిమిత్తం గుంటూరుకు వలస వెళ్లగా ఇతను ఇంటి దగ్గరే ఉన్నాడు. ఇంకా పెళ్లి కాలేదు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని తుగ్గలి ఎస్‌ఐ మల్లికార్జున తెలిపారు.

సర్వేలో గుర్తించిన సమస్యలు పరిష్కరించండి

చిప్పగిరి: ఫీల్డ్ సర్వే లో గుర్తించిన వివిధ భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వేయర్లను, వీఆర్‌ఓ లను డిప్యూటీ తహసీల్దారు గుండాల నాయక్ ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్‌ఓలు, సర్వేయర్‌లకు భూముల రీ సర్వే పై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు రంగన్న, మల్లికార్జున, చంద్రనాయక్, సర్వేయర్లు రోజావాణి, రజియ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



ఫైర్‌స్టేషన్ ఆవరణలో మంటలను అదుపులో తెచ్చే విధానాన్ని ప్రదర్శిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎమ్మిగనూరుటౌన్: ప్రతి ఒక్కరికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఫైర్‌ఆఫీసర్ రామాంజినేయులు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపులో భాగంగా గురువారం పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించి, ప్రమాదాలు సంభవించినప్పుడు సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చే విధానాలను ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు.

ముగిసిన అగ్నిప్రమాపక వారోత్సవాలు

ఆలూరు రూరల్: ఈ నెల 14 నుంచి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు గురువారం రోజు ముగిసాయి. ఈ మేరకు ఆలూరు ఫైర్ అధికారి ఖాద్రి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఫైర్ కార్యాలయంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆలూరు ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎం అర్లమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంల వచ్చిందటే ఏదో ఒక మూలన అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయన్నారు.అంతకుముందు 1944లో ముంబాయి డాక్ యార్డ్‌లో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని మౌనం పాటించారు.

సమగ్ర సర్వేతో భూ వివాదాలకు చెక్



ఇబ్రహీంపురంలో స్టోన్ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ నిత్యానందరాజు

నందవరం : సమగ్ర భూ సర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని తహసీల్దార్ నిత్యానందరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇబ్రహీంపురంలో స్టోన్‌ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా భూ సర్వే చేయించి భూ హక్కు పత్రాలను అందజేస్తుందన్నారు. సమగ్ర భూ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. రైతులకు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలో మాచాపురం, పూలచింత, మిట్టసోమపురం, ఇబ్రహీంపురం గ్రామాల్లో సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అబ్బర్‌బాషా, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు

నందవరం: 'స్పందన'లో ఇచ్చిన అర్జీలపై నిర్లక్ష్యం వహించొద్దని తహసీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీఓ కృష్ణమూర్తి సూచించారు. గురువారం స్పందనపై జిల్లా కలెక్టర్ సృజన వీడియో కాన్ఫరెన్స్‌ను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు తిలకించారు. వారు మాట్లాడుతూ..స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టు తిప్పుకోవద్దని సూచించారు. స్పందన కార్యక్రమం పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ఎమ్మిగనూరు నియోజకవర్గానికి స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా పరిషత్ సీఈఓ నరసరెడ్డి, నందవరం మండలానికి స్పందన ప్రత్యేక అధికారిగా జిల్లా ఇండస్ట్రీయల్ మేనేజర్ సోమశేఖరరెడ్డిని నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, ఎంఈఓ సుదర్శన్‌రెడ్డి, వైద్యాధికారిణి సౌజన్యలత, ఏఓ మగ్రి స్రవంతి, పీఆర్ ఏఈ జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



హిటాచీతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

పత్తికొండ రూరల్ : పత్తికొండలో రోడ్డు విస్తరణలో భాగంగా గురువారం ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టారు. అంబేడ్కర్ కూడలిలో గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ముందున్న రేకుల షెడ్‌లను దుకాణదారులు తొలగించుకోగా అక్రమ కట్టడాలను హిటాచీతో అధికారులు కూల్చివేశారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి : పేదల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెదపీట వేశారని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని కోతికొండ, ఎద్దులదొడ్డిలో గురువారం ఎమ్మె ల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీస్తూ..సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పక్కా గృహాలు మంజూరు చేయాలని, శుద్ధజలం సరఫరా కావడం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అంతకుముందు వైఎస్ విజయమ్మ జన్మదినం సందర్భంగా కోతికొండలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు.

కష్ట కాలంలోనూ పథకాలు అమలు

కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా వైఎస్సార్‌సీపీ సర్కార్ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. ఇంకా ఎవరికైనా పథకాలు రాకపోతే తమ దృష్టికి తేవాలన్నారు. ఏకారణం చేత రాలేదు అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. సాంకేతిక కారణాలతో అర్హులకు పథకాలు రాకపోతే వాటిని వెంటనే అధికారులు సరిచేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన రీతిలో సంక్షేమ పాలన అందించేందుకు సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, వైస్ ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేష్, జిల్లా కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ టీఎండీ హుసేన్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు మోహన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, చిరంజీవి, హరిశ్చంద్ర, రామాంజినేయులు, రామయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి గడువు పొడిగింపు

గోనెగండ్ల: మండల కేంద్రం గోనెగండ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఈనెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు ఎంఈఓ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేజీబీవీలో 6వ తరగతిలో 40 సీట్లు ఉన్నాయన్నారు. అనాథ పిల్లలు, బడి బయట, బడిమానేసిన పిల్లలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలోని పేద బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

మద్దికెర : కస్తూర్బా విద్యాలయంలో 6 వతరగతిలో ప్రవేశానికి ఈనెల 30 వతేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ అబిదాబేగం గురువారం తెలిపారు. పేద, అనాథ, బడిబయటి పిల్లలు, మధ్యలో చదువు మానేసిన బాలికలు మాత్రమే ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

హొళగుంద: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6, 7, 8వ తరగతితో పాటు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ రుక్షానా ఓ ప్రకటనలో కోరారు. ప్రస్తుతం కేజీబీవీలో 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 7, 8వ తరగతిలో 7 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు.

టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ



రోగులకు పోషకాహర కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లా టీబీ నియంత్రణ శాఖ అధికారి

ఎమ్మిగనూరుటౌన్: ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లను గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జిల్లా క్షయ నియంత్రణ శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోషకాహారం ద్వారా క్షయ వ్యాధి గ్రస్తులు త్వరగా కోలుకుంటారన్నారు. అదే విధంగా వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ప్రతి నెల వారి ఖాతాల్లో రూ.500లు జమ చేస్తుందని చెప్పారు. అలాగే దాతల సహకారంతో పోషకాహార కిట్లను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సుధాకర్, టీబీ సూపర్‌వైజర్లు చాంద్‌బాషా, మల్లికార్జున, దాతలు శివరామిరెడ్డి, యుఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు

హొళగుంద: అమావాస్య సందర్భంగా గురువారం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు,మహామంగళహారతి, అర్చనలతో పా టు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా హొళగుంద సిద్దేశ్వరస్వామి, వీరభద్రేశ్వరస్వామి, సాయిబాబా మందిరం, గజ్జహళ్లి పోతులింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు పూజ లు చేశారు. ఎల్లార్తి షేక్షావలి, షాషావలి, హొళగుంద సాయిబన్న, చిణిగితాతా దర్గాల్లో భక్తులు ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు.

అభయాంజనేయుడికి పూజలు

పత్తికొండ రూరల్ : పత్తికొండ–కర్నూలు రోడ్డులో వెలసిన అభయాంజనేయస్వామికి గురువారం అమావాస్య పూజలు వైభవంగా నిర్వహించారు. అర్చకుడు రవి స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. సేవాదళ్ సంస్థ అధ్యక్షుడు పి.మురళీధర్‌రెడ్డి సహకారంతో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.

గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్



సమావేశంలో మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

ఆస్పరి: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతుగా తోడ్పాటు అందించాలని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. గురువారం ఆస్పరి గ్రంథాలయంలో గ్రంథాలయాల అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రంథాలయాలను పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షల కోసం ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి నెలలో ఒక రోజు అన్ని గ్రంథాలయాల్లో జగనన్న స్వచ్ఛ గ్రంథాలయం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆస్పరి గ్రంథాలయానికి త్వరలో మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. అనంతరం లైబ్రరీ సభ్యత్వం తీసుకున్న వారికి చైర్మన్ రసీదులు అందజేశారు. కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, హెచ్‌ఎం జ్యోతి మూర్తి, సొసైటీ సీఈఓ అశోక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, ఆలూరు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాంభీం నాయుడు, వీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకర రామాంజినేయులు, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప,ప్రకాష్ గౌడ్, గఫూర్,వీరేష్, కౌలుట్లయ్య, శివకోటి తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్లు విడుదల

ఆస్పరి: వాల్మీకి, బోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మే 31న చేపటనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను గురువారం వీఆర్‌పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, మండల సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన, సొసైటీ సీఈఓ అశోక్, నాయకులు రాంభీంనాయుడు, సుంకర రామాంజినేయులు, లక్ష్మీనారాయణ, పెద్దయ్య, తిమ్మప్ప, శివ, శివకోటి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

మద్దికెర : విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ డీఈ సుధాకర్ సూచించారు. గురువారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వినియోగదారులు, రైతులు కలిసి అధికారులకు విద్యుత్ సమస్యలు విన్నవించారు. వ్యవసాయానికి ఉదయం పూట 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిల్లులు చెల్లించకపోతే కనెక్షన్ తొలగించాల్సి వస్తుందన్నారు. వేసవి అయినందును విద్యుత్ వినియోగం పెరిగిందని, అయినా రైతులకు 9 గంటల పాటు విద్యుత్ అందిస్తున్నామన్నారు.

కొండరాయిని తొలగించండి

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్ల ఎస్సీ కాలనీలో నరసప్ప దేవాలయం వద్ద కొండపై ఉన్న రాయిని తొలగించి రక్షణ కల్పించాలని కాలనీ వాసులు కోరారు. ఎండ వేడిమికి ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం కొండ రాయి రెండుగా చీలిపోయిన విషయం తెలిసిందే. ఆ రాయిని తొలగించాలని గురువారం కాలనీ వాసులు హరిజనవాడ పాఠశాల వద్ద ఎమ్మిగనూరు–కర్నూలు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. కాలనీ వాసులకు కేవీపీఎస్, డీఎస్‌యూ తదితర సంఘాల నాయకులు కరుణాకర్, గానిగ బాషా, శరత్ కుమార్‌లు మద్దతు తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ఆలూరు రూరల్: మేజర్ గ్రామ పంచాయతీ ఆలూరు అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ కృష్ణ కుమార్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటి పన్నులు, కుళాయి పన్నులతో పాటు బిల్డింగ్ పర్మిషన్ నగదును ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు.